**Name of the Publication:** Surya

**Date:** 22.11.2013

**Edition:** Vijayawada

**Headline:** 'Sacha Saathi" Awareness program

# సామాజిక అవగాహన శిబిరం 'సచ్చాసాథీ'

విజయవాడ, మేజర్‌న్యూస్ : మురుగప్ప గ్రూప్‌కు చెందిన ఆర్థిక సేవల విభాగం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సిఐఎఫ్‌సిఎల్) రెండు రోజుల సామాజిక అవగాహన శిబిరం 'సచ్చాసాథీ'ను ఆటోనగర్‌లో గురువారం ప్రారంభమైందని సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రక్కర్లు, డ్రైవర్లు, ఫ్లీట్ నిర్వాహకుల అవసరాలను అర్థం చేసుకునే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయటంతో పాటుగా సుశిక్షితుల సూచనలు, కౌన్సిలింగ్ ద్వారా వారి జీవితాలకు అదనపు విలువను తగు రీతిలో సహాయం అందిస్తామన్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలు, వాహన నిర్వహణ సలహాలు భద్రంగా వాహనం నడపటంలో మెళకువలు, ప్రాథమిక చికిత్స శిక్షణ, రుణాలు, పథకాల పట్ల అవగాహన, వారి పిల్లల ప్రత్యేకమైన కెరీర్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. వైద్య సలహాదారులు ఆరోగ్య ప్రాధాన్యతను వివరించడంతో పాటుగా పరిశుభ్రత ఆవశ్యకతను తెలిపారు. వ్యక్తిగత భద్రత, రక్షణాత్మక డ్రైవింగ్‌కు సంబంధించిన సుశిక్షితమైన శిక్షణను అందించారు. ఈ శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించిందని, మొదటి రోజే 300 మందికి పైగా ట్రక్కర్లు పాల్గొనటంతో పాటుగా శిబిరం వద్ద అత్యుత్తమ సమయం గడిపామని తెలిపారు.